TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను, తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 53 | మంగళవారం 08-10-2024 | పేజీలు : 5 | వెల :4/-

# 2026 మార్చి నాటికి నక్సలిజం అంతం

**న్యూఢిల్లీ - వచ్చే ఆరు నెలల్లో భారత్ ను వామపక్ష ఉగ్రవాద రహిత దేశంగా వచ్చే ఆరు నెలల్లో వామపక్ష ఉగ్రవాద రహిత దేశంగా మారుస్తాం.ఛత్తీస్‌గఢ్ అబుజ్ మడ్ దండకారణ్యంలో భారీ ఎన్‌కౌంటర్, 31 మంది కీలక మావోయిస్టుల మ ృతి ఘటన నేపథ్యంలో .. నక్సల్ ప్రభావిత రాష్ట్రాల సీఎంలు, హోంమంత్రులు, ఉన్నత పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఒకరకంగా మావోయిస్టులే టార్గెట్‌గా కేంద్ర ప్రభుత్వం తన చర్యల వేగాన్ని పెంచింది. ఈ స్థితిలో సోమవారం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కేంద్ర హోంశాఖ సమీక్ష సమావేశమయ్యారు.ఈ సమావేశానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ జితేందర్, ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ ద్వారకా తిరుమలరావు, చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్ హాజరయ్యారు.**




ఈ సమావేశానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ జితేందర్, ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ ద్వారకా తిరుమలరావు, చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్ హాజరయ్యారు.అర్బన్ నక్సల్ అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షత వహించారు. ఈ భేటీలో మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల సీఎంలు, హోం మంత్రులు, సీఎస్‌లు, డీజీపీలు, కేంద్ర మంత్రులు, పలు కీలక శాఖల కార్యదర్శులు, కేంద్ర సాయుధ బలగాల, ఇంటెలిజెన్స్ ఉన్నతాధికారులు హాజరయ్యారు. దేశంలో మావోయిస్టు సమస్యను లేకుండా చేయడమే ప్రస్తుత లక్ష్యమని ఇప్పటికే అమిత్ షా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తదుపరి కార్యాచరణ, రాష్ట్రాల భాగస్వామ్యంపై చర్చించారు.ఈ సమీక్ష సమావేశానికి ఒడిశా, పశ్చిమ బెంగాల్, బీహార్, ఝూరండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్, కేరళ రాష్ట్రాల మంత్రులు, అధికారులు హాజరయ్యారు.మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల్లో చేపట్టాల్సిన అభివ ృద్ధి కార్యక్రమాలు, ప్రస్తుతం ఉన్న భద్రత సమస్య నుంచి ఆయా ప్రాంతాలకు విముక్తి కల్పించడం, సమాచార వ్యవస్థను నెలకొల్పడం, ఆయా ప్రాంతాల్లో ఏకలవ్య పాఠశాల ఏర్పాటు వంటి కీలక అంశాలపై చర్చించారు.

కేంద్రం చేపట్టే కార్యక్రమాల వివరాలను రాష్ట్రాలకు ఆయా శాఖల కేంద్ర మంత్రులు వివరించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ప్రస్తుతం చేపట్టిన ఆపరేషన్, సాయుధ బలగాల కార్యాచరణ, బలగాల మోహరింపు వివరాలను ఇంటిలిజెన్స్ అధికారులు అందించారు. మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలకు అభివ ృద్ధి సాయాన్ని అందిస్తున్న మరో ఐదు కేంద్ర శాఖల మంత్రులతో పాటు డిప్యూటీ నేషనల్ సెక్యూరిటీ అడ్వయిజర్, కేంద్ర, రాష్ట్రాల ఉన్నతాధికారులు, కేంద్ర సాయుధ బలగాలకు చెందిన సీనియర్ ఆఫీసర్లు కూడా ఈ సమావేశంలో పాల్గొననున్నారు ఈ సందర్భంగా ఆయా రాష్ట్రాల్లో నక్సల్స్ ఏరివేత, తాజా పరిస్థితులు, అభివ ృద్ధి ఇతర అంశాలపై చర్చించారునక్సల్ ఏరివేత కార్యక్రమంలో భాగంగా ఆపరేషన్ కగార్ లో నక్సల్ ను ఏరివేత లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పనిచేస్తున్నాయని కేంద్ర మంత్రి అమిత్ షా అన్నారు. వివిధ అధికారుల మనో భావాలను అడిగి తెలుసుకున్నారు. వివిధ

మిగతా 2లో

## ఆ మాజీ మేయర్ అడుగులు టీడీపీ వైపు..



**హైదరాబాద్:**మాజీ మంత్రి ఎమ్మెల్యే మల్లారెడ్డి మనమరాలు ఎంఎల్ఏ మర్రి రాజశేఖర్ రెడ్డి కూతురు వివాహం త్వరలో జరగనుంది. ఈ నేపథ్యం లో ఆహ్వాన పత్రికను చంద్రబాబుకు ఇచ్చారు మల్లారెడ్డి , మర్రి రాజశేఖర్ రెడ్డి. తీగల క ృష్ణారెడ్డిలు . నేటి ఉదయం హైదరాబాద్ లోని చంద్రబాబు నివాసానికి హైదరాబాద్ మాజీ మేయర్ తీగల క ృష్ణారెడ్డి తో కలిసి మల్లారెడ్డి , మర్రి వెళ్లారు. వివాహానికి రావాల్సిందిగా ఆహ్వాన పత్రికను ఇచ్చారు మల్లారెడ్డి..అనంతరం మాజీ మంత్రి ఎమ్మెల్యే మల్లారెడ్డి , మర్రి రాజశేఖర్ రెడ్డి, తీగల క ృష్ణారెడ్డి. ఈ సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు తో దాదాపు గంట పాటు సమావేశం అయ్యారు . ఆ తర్వాత తీగల క ృష్ణారెడ్డి మీడియా తో మాట్లాడుతూ. త్వరలో టీడీపీలో చేరతానని అన్నారు.. టీడీపీ హయాంలోనే హైదరాబాద్ అభివ ృద్ధి చెందిందని అన్నారు . తెలంగాణలో టీడీపీకి చాలా మంది అభిమానులు ఉన్నారనీ కొందరు ఎంఎల్ఏ కూడా టీడీపీ లు చేరనున్నారని చెప్పారు. .. తెలంగాణలో టీడీపీకి మళ్లీ పూర్వవైభవం తీసుకొస్తామన్నారు.

## కార్మికులకు బోనస్ ఇచ్చింది కాంగ్రెస్..

- ఉప ముఖ్యమంత్రి భట్టి
- కార్మికుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వడమే లక్ష్యం
- పింఛన్ దారులకు న్యాయం చేస్తా
- బొగ్గు ఉత్పత్తి ఖర్చు తగ్గించండి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలి




**హైదరాబాద్ :** సింగరేణిని బీఆర్ఎస్ నిర్వీర్యం చేసిందని, కార్మికుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం ప్రజాభవన్ లో సింగరేణి కార్మికులకు బోనస్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటనలే పరిమితం కాకుండా సింగరేణిలో వచ్చిన లాభాల్లో కార్మికులకు బోనస్ ను పండుగ కంటే ముందే ఇచ్చామన్నారు. సింగరేణి కార్మికుల అన్ని అవసరాలను తీరుస్తామన్నారు. సింగరేణి సంస్థ కార్మికుల ఆస్తి సింగరేణి సంస్థ కార్మికులదని, సింగరేణి ఆస్తి కార్మికులదని, కేవలం వాళ్లని నిలబెట్టి ముందుకు తీసుకెళ్లే బాధ్యత మాత్రమే ప్రభుత్వానిదని

మిగతా 2లో

## లాలు ప్రసాద్ యాదవ్, తేజస్వీయాదవ్‌కు ఊరట



### 'ల్యాండ్ ఫర్ జాబ్స్' కేసులో బెయిలు

**న్యూఢిల్లీ:** 'ల్యాండ్ ఫర్ జాబ్స్' కేసులో బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలు ప్రసాద్ యాదవ్, ఆయన తనయులు తేజస్వీయాదవ్, తేజ్ ప్రతాప్ యాదవ్‌కు ఢిల్లీ కోర్టులో ఊరట లభించింది. కొద్దిసేపటి క్రితం బెయిలు మంజూరు చేస్తూ రౌస్ ఎవెన్యూ కోర్టు ఆదేశాలు జారీచేసింది. ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే బెయిలు మంజూరు చేస్తూ ఒక్కొక్కరు రూ. లక్ష రూపాయల పూచీకత్తు సమర్పించాలని ఆదేశించారు. విచారణ సందర్భంగా వారిని అరెస్ట్ చేయరాదని దర్యాప్తు అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ముగ్గురూ తమ పాస్‌పోర్టులను సమర్పించాలని కోర్టు ఆదేశించింది.

## వైద్యశాస్త్రంలో ఇద్దరికి నోబెల్ బహుమతి




ప్రపంచ ప్రఖ్యాత నోబెల్ బహుమతుల ప్రకటన సోమవారం నుండి మొదలైంది. ఇవాళ వైద్యశాస్త్రంలో చేసిన అసాధారణ పరిశోధనకు గాను ఇద్దరు అమెరికన్ డాక్టర్లకు నోబెల్ బహుమతి ప్రకటించారు. విక్టర్ ఆంబ్రోస్, గ్యారీ రవ్కున్ ఈ పురస్కారానికి ఎంపికయ్యారు.జన్యు కార్యకలాపాలను నియంత్రించే ప్రాథమిక సూత్రమైన మైక్రో ఆర్ఎన్ఏ.. పోస్ట్ ట్రాన్స్ స్క్రిప్షనల్ జీన్ రెగ్యులేషన్ లో దాని పాత్రపై చేసిన పరిశోధనల్లో వీరిరువురికి నోబెల్ పురస్కారం అందిస్తున్నట్టు స్వీడన్ లోని నోబెల్ బ ృందం సోమవారం ప్రకటించింది. కాగా ఇప్పటివరకు వైద్యశాస్త్రంలో 227 మంది నోబెల్ బహుమతి అందుకున్నారు. ఆల్ఫ్రెడ్ నోబెల్ వర్ధంతి రోజైన డిసెంబర్ 10న జరిగే వేడుకల్లో గ్రహీతలకు బహుమతితో పాటు, లక్ష డాలర్లను అందజేస్తారు.

## గాజా యుద్ధానికి ఏడాది..



పాలస్తీనా మిలిటెంట్ సంస్థ హమాస్‌ను తుదముట్టించడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ మొదలుపెట్టిన గాజా యుద్ధానికి ఏడాది పూర్తయింది. గతేడాది అక్టోబర్ 7న ఈ యుద్ధం ప్రారంభమైంది. హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయెల్ నగరాల్లోకి చొరబడి దాదాపు 1,200 మంది పౌరులను పొట్టనబెట్టుకున్నారు. 250 మందికి పైగా బందీలుగా మార్చుకున్నారు. హమాస్ ముష్కరులు సృష్టించిన నరమేధానికి ప్రతీకారంగా ఇజ్రాయెల్ సేనలు యుద్ధాన్ని ఆరంభించాయి.

ఇజ్రాయెల్ ప్రతీకార దాడుల్లో ఇప్పటివరకు కనీసం 41,000 మంది చనిపోయి ఉంటారని అంచనాగా ఉంది. గాజా స్ట్రిప్‌లో ఆదివారం కూడా ఇజ్రాయెల్ వైమానిక దాడులు కొనసాగించింది. ఒక మసీదు, యుద్ధ నిరాశ్రయులకు ఆశ్రయం కల్పిస్తున్న ఓ పాఠశాల లక్ష్యంగా వైమానిక దాడి జరిపింది. ఈ ఘటనలో కనీసం 26 మంది చనిపోయినట్టు తెలుస్తోంది. హమాస్ ఉగ్రవాదులకు సంబంధించిన లక్ష్యాలపై తాము కచ్చితమైన దాడులు చేశామని ఇజ్రాయెల్ ఆర్మీ ప్రకటించింది.కాగా హమాస్‌కు మద్దతుగా నిలుస్తున్న లెబనాన్ మిలిటెంట్ సంస్థ 'హిజ్బుల్లా' స్థావరాలను కూడా ఇజ్రాయెల్ ధ్వంసం చేస్తోంది. ఇందుకు సంబంధించిన ఆపరేషన్లను ఇటీవలే మొదలుపెట్టింది. ఈ మేరకు ఆ దేశ బలగాలు క్షేత్రస్థాయిలో దాడులను ముమ్మరం చేశాయి. లెబనాన్‌లో హిజ్బుల్లా స్థావరాల ధ్వంసం ప్రక్రియ ఆదివారం మరింత ముమ్మరం అయింది. బీరుట్‌లో వైమానిక దాడులు పెరిగాయి. నగరంలోని దక్షిణ శివారు ప్రాంతాల్లో ఇజ్రాయెల్ సేనలు జోరుగా వైమానిక దాడులు జరిపాయి. హిజ్బుల్లా ఉగ్రవాద స్థావరాలు, ఆయుధ నిల్వ కేంద్రాలను తమ క్షిపణులు తాకాయని ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. బీరుట్‌లోని హిజ్బుల్లా ఇంటెలిజెన్స్ ప్రధాన కార్యాలయాన్ని కూడా తమ యుద్ధ విమానాలు ఛేదించాయని తెలిపింది.మరోవైపు ఇజ్రాయెల్‌లో మూడవ అతిపెద్ద నగరమైన హైఫాకు దక్షిణాన ఉన్న సైనిక స్థావరాన్ని తమ క్షిపణి తాకిందని హిజ్బుల్లా ప్రకటించింది. 'ఫాడీ 1' క్షిపణులతో దాడి చేశామని పేర్కొంది. కాగా దేశంలోని ఉత్తర ప్రాంతంలో జరిగిన ఈ దాడిలో 10 మంది గాయపడ్డారని ఇజ్రాయెల్ మీడియా తెలిపింది.కాగా లెబనాన్‌లో 2000 మందికి పైగా చనిపోయినట్టు అంచనాగా ఉంది.

# 2026 మార్చి నాటికి నక్సలిజం అంతం



రాష్ట్రాల డీజీపీలు మాట్లాడారు.వీరు తెలిపిన అంశాల ప్రకారం, . ముఖ్యంగా మారుమూల ప్రాంతాల అభివ ృద్ధికి నక్సల్ పెద్ద అడ్డుగోడగా నిలిచారు. అంతేకాదు ప్రభుత్వం గిరిజనులకు అందిస్తున్న పలు అభివ ృద్ధి సంక్షేమ కార్యక్రమాలను మావోలు అడ్డుకుంటున్నారనే వాదన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతున్నాయి. అంతేకాదు మారుమూల గిరిజన ప్రాంతాల్లోని యువకులను బలవంతంగా మావోయిస్టు పార్టీలో చేర్చుకుంటున్నారనే వాదన వినిపిస్తోంది.వారి దళంలో చేరకపోతే కుటుంబ సభ్యులను ఊచకోత కోస్తారనే భయంతో కొంత మంది గిరిజనులు, స్థానికులు బలవంతంగా మావోయిస్టు పార్టీలో చేరుతున్నారు. మరికొందరు స్వఛ్ఛందంగా మావో సిద్ధాంతాలకు ఆకర్షితులై ఆ పార్టీలో చేరుతున్నట్టు సమాచారం. ఈ దిశలో గత పదేళ్లలో నక్సల్స్ ఏరివేతే లక్ష్యంగా ఎన్నో ఆపరేషన్లను కేంద్రం చేపట్టింది. అలాగే యువత, కొత్తవారు నక్సలిజం వైపు ఆకర్షితులు కాకుండా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో అభివ ృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది.ప్రస్తుతం వామపక్ష తీవ్రవాదం కొన ఊపిరితో ఉందని కేంద్ర హోంశాఖ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. తాజా లెక్కలే ఇందుకు నిదర్శనమని తెలిపింది. గడిచిన 280 రోజుల్లో జరిగిన ఎన్ కౌంటర్లలో 202 మంది నక్సల్స్ మ ృతిచెందారని ప్రకటించింది. అలాగే ఈ ఏడాది 723 మంది మావోయిస్టులు లొంగిపోగా, 812 మందిని అరెస్టు చేసినట్లు వెల్లడించింది. ఇక 2010తో పోల్చితే మావోయిస్టులు చేపట్టిన హింసాత్మక ఘటనలు72 శాతం మేరకు తగ్గినట్టు గణాంకాలు చెబుతున్నాయి.హింస కారణంగా చనిపోయినవారి సంఖ్య కూడా 86 శాతం తగ్గిందని కేంద్రం తెలిపింది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో 14,400 కి.మీ. పొడవైన రోడ్లతోపాటు 6,000 మొబైల్ టవర్లు నిర్మించినట్టు వివరించింది.ఉగ్రవాద రహిత దేశమే లక్ష్యంగా.. దేశంలోని ఉగ్రవాద ప్రభావిత రాష్ట్రాల్లో అభివ ృద్ధి, సంక్షేమం సమతూకంతో నడవాలి. సమాంతన ఉగ్రవాద పాలనపై దండెత్తాలి. అందుకు రవాణా. సమాచార వ్యవస్థల్ని బలోపేతం చేసుకోవాలి. ఇక్కడ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సమన్వయంతో పని చేయాలి. కేంద్ర బలగాలతో రాష్ట్ర పోలీసులూ జత కలవాలి. నిఘా వ్యవస్థను పటిష్ట పర్చుకోవాలి. చత్తీస్ గఢ్ లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమష్టిగా పని చేశాయి. దశాబ్దాలుగా తిష్టవేసిన మావోయిస్టుల ఏరివేతలో సతాలీతాలు సాధిస్తున్నాయి. గ్రామాల్లో పరిస్థితి మారింది. ప్రజలు ప్రజాస్వామ్యం వైపు మొగ్గు చూపుతున్నారు. ఎన్నికలు సక్రమంగా జరుగుతున్నాయి. త్వరలోనే మావోయిస్టుల రహిత రాష్ట్రంగా చత్తీస్ గఢ్ ఆవతిరేచబోతోందని, ఇందుకు ఏపీ, తెలంగాణ, ఒడిషా, మహారాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే సంపూర సహకారం ఇచ్చాయని, ముమ్ముందు మరింత అప్రమత్తం కావాలని కేంద్ర మంత్రి అమిత్ షా కోరారు.

# కార్మికులకు బోనస్ ఇచ్చింది కాంగ్రెస్..

డిప్యూట సీఎం అన్నారు. సింగరేణిని కాపాడుకుంటూ సంస్థ ఆధీనంలోని ఒక్క మైన్‌ని కూడా బయటకు పోకుండా చూసే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. కార్మికులను నిలబట్టడానికి ఏం చేయడానికైనా రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అవసరమైతే కేంద్రంతో కూడా మాట్లాడతామని హామీ ఇచ్చారు. అనంతరం కార్మికులకు చెక్కుల పంపిణీ చేశారు. ృత ఉందని భట్టి విక్రమార్క అన్నారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీని%ాా% కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 400 కోట్లు ఇచ్చి జీవం పోషించిందని చెప్పారు. కార్మికులకు వాస్తవ పరిస్థితులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. కార్మికుల అభివ ృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అరకొరగా పంచితే.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన లాభాలను అధికారికంగా ప్రకటించిందని చెప్పారు. కార్మికుల అభివ ృద్ధికి ఎంత కేటాయిస్తున్నామో పబ్లిక్‌గా చెప్పామన్నారు. సింగరేణి బొగ్గు తవ్వకాల ఖర్చు తగ్గించాలని సూచించారు.%ప్రతి బొగ్గు బావి దగ్గర దసరా పండుగ నిర్వహించాలని, ముందుగా కార్మికులకు విందు ఏర్పాటు చేయాలని సింగరేణి జీఎంను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. సింగరేణి భవిష్యత్తును నిరయించే అధికారం కార్మికులదేనన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ దోపిడీ జరుగుతుందంటూ వారి జీతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సింగరేణి సెగ్మంట్‌లలో పైలట్ ప్రాజెక్ట్ యంగ్ ఇండియా స్కూల్స్‌ను ప్రారంభిస్తామన్నారు. సింగరేణిలో పదవీ విరమణ పొందిన కార్మికుల పెన్షన్ విషయాన్ని పరిశీలించి వారికి కూడా న్యాయం చేస్తామన్నారు.

కార్మికులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం: మంత్రి పొంగులేటి%ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాత సింగరేణి సంస్థ మొట్టమొదటిసారిగా అత్యధిక బొగ్గు ఉత్పత్తితోపాటు అత్యధిక లాభాలను కూడా గడించడం హర్షించదగిన విషయమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక పక్షపాత ప్రభుత్వం అని, కార్మికులందరికీ కచ్చితంగా అండగా ఉంటుందని చెప్పారు. సింగరేణి కార్మికులకు బోనస్ చెక్కుల పంపిణీ కార్యక్రమం సందరరేగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పెద్దమనస్సుతో కష్టపడిన కార్మికులకు బోనస్ ప్రకటించడం, కాంట్రాక్ట్ కార్మికులకు కూడా తొలిసారి బోనస్ అందించడం గొప్ప విషయం అన్నారు.%సింగరేణి గనులు ఉన్నచోట హాస్పిటల్స్‌లో కనీస వసతులు లేవని, ఇది బాధాకరమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ అన్నారు. సింగరేణి ఉద్యోగుల కోసమే కాకుండా మైన్స్ ఉన్న ప్రాంతంలో అత్యాధునిక వైద్య సేవలను అందించేలా కార్పొరేట్ హాస్పిటల్స్ కట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని అన్నారు.

హైదరాబాద్‌లోని టాప్ ఎడ్యుకేషన్ ను సింగరేణి కార్మికుల పిల్లలకు కూడా అందించాల్సి ఉందని చెప్పారు. కార్మికులకు ఇళ్లు అందించే దిశగా మంత్రి మండలిలో మాట్లాడి అతి త్వరలో కార్మికులకు తీపికబురు అందిస్తామని హామీ ఇచ్చారు. సింగరేణి ఉత్పత్తిని గణనీయంగా పెంచి భారీ లాభాలు గడించేందుకు అన్ని రకాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం క ృషి చేస్తుందని పొంగులేటి భరోసా ఇచ్చారు.

# దీపావళికి ముందు మహిళలకు గుడ్‌న్యూస్..

ఈ రోజుల్లో గ్యాస్ సిలిండర్ ప్రతి ఇంట్లో ఉంటుంది. గతంలో కట్టెల పొయ్యిపై వంట చేసేవారు. పొగ వల్ల ఇబ్బందులు వస్తాయన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం అందరికి గ్యాస్ సిలిండర్ ఉండాలని ప్రధాన మంత్రి ఉజ్వల యోజన స్కీమ్‌ను తీసుకువచ్చింది. దీంతో మహిళల పేరుపై చాలా మందికి ఉచితంగా గ్యాస్ కనెక్షన్ అందించింది మోడీ సర్కార్. ఇక దీపావళికి ముందు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం మహిళలకు పెద్ద బహుమతిని ఇవ్వబోతోంది. ఈ దీపావళి రోజున 'ప్రధాన మంత్రి ఉజ్వల యోజన' లబ్ధిదారులందరికీ ఉచితంగా ఎల్‌పిజి సిలిండర్లు అందజేస్తామని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రకటించారు. ఇందుకు సంబంధించిన ప్రకటన తన పోస్ట్ ద్వారా ప్రకటించారు. దీంతో పాటు దీపావళికి ముందే అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు సీఎం యోగి. దీంతో లబ్దిదారులు ఈ ఉచిత సిలిండర్ ప్రయోజనం పొందనున్నారు.

యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఒక పోస్ట్‌ను షేర్ చేయడం ద్వారా ఈ సమాచారాన్ని అందించారు. దీపావళి సందరరేగా 'ప్రధానమంత్రి ఉజ్వల యోజన' లబ్ధిదారులందరికీ ఉచితంగా ఎల్‌పీజీ సిలిండర్లు పంపిణీ చేయాలని సీఎం యోగి తన దేశంలోని ప్రతి గ్రామంలో మహిళలు గ్యాస్ సిలిండర్‌పైనే వంట చేసుకునే విధంగా ప్రభుత్వం ఈ ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకాన్ని ప్రారంభించింది. తద్వారా మహిళలు సులభంగా గ్యాస్‌తో ఆహారాన్ని వండుకోవచ్చు. ఈ పథకం వచ్చిన తర్వాత ప్రతి మహిళ కట్టెల పొయ్యిపై వంట చేసుకోకుండా గ్యాస్ సిలిండర్ ద్వారా వంట




చేసుకుంటున్నారు. కట్టెల పొయ్యితో వంట చేయడం ద్వారా పొగ వల్ల చాలా మంది స్త్రీలకు అనేక రకాల కంటి సమస్యలు కూడా ఉన్నాయి. ఈ సమస్యను అధిగమించేందుకు ప్రభుత్వం ప్రధాన మంత్రి ఉజ్వల యోజనను ప్రారంభించింది ఉజ్వల యోజనను 2016లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ పథకం ద్వారా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న మహిళలకు గ్యాస్ కనెక్షన్‌తో పాటు ఉచితంగా సిలిండర్‌ను అందజేస్తున్నారు. దీనితో పాటు, సిలిండర్‌తో పాటు గ్యాస్ స్టవ్ కూడా ఉచితంగా లభిస్తుంది.

# భారత్ మీదుగా ఎగురుతున్న చైనా గూఢచారి బెలున్..

చైనీస్ గూఢచారి బెలూన్ భారతదేశం మీదుగా ఎగురుతోంది. ఈస్టర్న్ ఫ్రంట్ ప్రాంతంలో ఎగురుతున్న బెలూన్‌ను కాల్చడానికి భారత వైమానిక దళం రాఫెల్ యుద్ధ విమానాన్ని ఉపయోగించింది. ఇలాంటి బెలూన్లు ఎత్తైన ప్రదేశంలో ఎగురవేయడం వల్ల ఎదురయ్యే సవాల్‌ను ఎదుర్కోవాలనే అంశంపై భారత వైమానిక దళం చాలా కాలంగా చర్చిస్తోంది. గతేడాది అమెరికా వైమానిక దళంతో కూడా చర్చలు జరిగాయి.ఈస్టర్న్ ఫ్రంట్‌లో 55,000 అడుగుల కంటే ఎక్కువ ఎత్తులో ఎగురుతున్న చైనా తరహా గూఢచారి బెలూన్‌ను భారత వైమానిక దళం కూల్చివేసింది. ఈ ఆపరేషన్ ఇటీవల సైన్యం నిర్వహించింది, అయితే సమాచారం ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. గత ఏడాది అమెరికా వైమానిక దళం కూల్చి వేసిన గూఢచారి బెలూన్ కంటే భారత వైమానిక దళం కాల్చివేసిన బెలూన్ పరిమాణం చిన్నది. గత సంవత్సరం, వైమానిక దళం చైనీస్ గూఢచారి బెలూన్‌ను కాల్చడానికి %ఖీ%-22 రాప్టర్ ఫైటర్ జెట్‌ను ఉపయోగించింది.

2023 ప్రారంభంలో, వైమానిక దళం దాని %ఖీ%-22 రాప్టర్ విమానంతో దక్షిణ కరోలినా తీరంలో ఒక చైనీస్ గూఢచారి బెలూన్‌ను కూల్చివేసింది. అమెరికా మీదుగా ఎగురుతున్న బెలూన్ చైనాకు చెందినదని, అందులో హై రిజల్యూషన్ కెమెరాలు అమర్చినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. అయితే అమెరికా వాదనను చైనా తోసిపుచ్చింది.భారత వైమానిక దళం కూల్చివేసిన బెలూన్ అండమాన్, నికోబార్ దీవుల ప్రాంతంలో ఎగురుతోంది. బెలూన్లు రహస్య ప్రాంతాన్ని పర్యవేక్షించడానికి ఉపయోగించడం



జరుగుతుంది. చైనీస్ గూఢచారి బెలూన్లు తమ ఆసక్తి ఉన్న ప్రాంతాలపై నిఘా ఉంచేందుకు ఉపయోగించే స్టీరింగ్ మెకానిజంను కలిగి ఉన్నాయని వార్తలు వినిపిస్తున్నాయి.

భారత వైమానిక దళం రాఫెల్ ఫైటర్ జెట్ ఉపయోగించి తూర్పు ఎయిర్ కమాండ్ ప్రాంతంలో ఎగురుతున్న బెలూన్‌ను కూల్చివేసి తన సామర్థ్యాన్ని నిరూపించుకుంది. బెలూన్ 55,000 అడుగుల కంటే ఎక్కువ ఎత్తులో ఎగురుతున్నందున ఈ ఆపరేషన్ సులభం కాదు. వైమానిక దళం చేసిన ఈ ప్రయత్నం, చైనా గూఢచారి బెలూన్‌లకు వ్యతిరేకంగా అమెరికా గతంలో చేసిన ప్రయత్నాల మాదిరిగానే భారతదేశ సామర్థ్యాలను చూపుతుంది.చైనీస్ బెలూన్ షూటింగ్ తర్వాత అమెరికా, చైనాల మధ్య పెద్ద ఎత్తున వైమానిక నిఘా కార్యక్రమాలకు సంబంధించి తీవ్ర ఆరోపణలు, ప్రత్యారోపణలు జరిగాయి. అమెరికా కఠిన వైఖరిని అనుసరించిన చైనా కూడా అమెరికాపై బెలూన్ ఎగరడం గూఢచర్యం కోసం కాదని, పొరపాటున అమెరికా గగనతలంలోకి ప్రవేశించిందని స్పష్టం చేసింది. బెలూన్ పరిశోధన ప్రయోజనాల కోసం విడుదల చేసింది. వాతావరణం కారణంగా అమెరికా మీదుగా వెళ్ళిందంటూ వివరణ ఇచ్చే ప్రయత్నం చేసింది.

## శబరిమల ప్రసాదంలోనూ కల్తీ.. మోతాదుకు మించి క్రిమి సంహారకాలు గుర్తింపు




తిరువనంతపురం: తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం ఇంకా సర్దుమనక ముందే మరో వివాదం తెరపైకి వచ్చింది. ఈ సారి శమరిమల ప్రసాదంలో కల్తీ జరిగిందంటూ ఇప్పుడు మరో ప్రసాదంపై వివాదం రేగింది. శబరిమల ప్రసాదం అరవణలో కల్తీ జరిగిందని, అందులో మోతాదుకు మించి క్రిమిసంహారకాలు కలిశాయన్న విషయం బయటకు వచ్చింది...తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం ఇంకా సర్దుమనక ముందే మరో వివాదం తెరపైకి వచ్చింది. ఈ సారి శమరిమల ప్రసాదంలో కల్తీ జరిగిందంటూ ఇప్పుడు మరో ప్రసాదంపై వివాదం రేగింది. శబరిమల ప్రసాదం అరవణలో కల్తీ జరిగిందని, అందులో మోతాదుకు మించి క్రిమిసంహారకాలు కలిశాయన్న విషయం బయటకు వచ్చింది. దీంతో ఇప్పటి వరకు తయారు చేసిన అరవణ ప్రసాదం డబ్బాలను ఎరువుగా మార్చనున్నారు. శబరిమల అయ్యప్ప దేవాలయంలో 6.65 లక్షల కంటైనర్లలో ఈ ప్రసాదం ఉంది. వీటిని గత ఏడాదిగా వాడకుండా అలాగే ఉంచేశారు.

ప్రసాదం తయారీలో ఉపయోగించిన యాలకుల్లో ఆమోదించదగ్గ స్థాయి కన్నా అధిక మోతాదులో క్రిమిసంహారకాలు కలిసినట్టు ఆరోపణలు వచ్చాయి. అందువల్లనే అరవణ ప్రసాదం పంపిణీని నిలిపివేశారు. అయితే, 'అరవణ'ను పెద్ద మొత్తంలో పారవేయడం అధికారులకు అనేక సవాళ్లను తెచ్చిపెట్టింది. అటవీ ప్రాంతాల్లో పారవేసేందుకు అధికారుల నుంచి వ్యతిరేకత ఎదురైంది. దీంతో భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఉండటానికి టీడీబీ దానిని శాస్త్రీయ విధానంలో పారబోసేందుకు టెండర్లను ఆహ్వానించింది.ఈ టెండర్‌ను కేరళకు చెందిన ఇండియన్ సెంట్రిఫ్యూజ్ ఇంజినీరింగ్ సొల్యూషన్స్ (ఐసీఈఎస్) టెండర్లను దక్కించుకుందని టీడీబీ అధ్యక్షుడు పీఎస్ ప్రశాంత్ డీహెచ్‌కి తెలిపారు. వారు కలుషితమైన ప్రసాదాన్ని ఎరువుగా మారుస్తారని తెలిపారు. హైదరాబాద్‌లోని తమ సదుపాయానికి తీసుకెళ్లిన తర్వాత 'అరవణ'ను శాస్త్రీయంగా ఎరువుగా మార్చాలని వారు ప్రతిపాదించారు. తొలుత కేరళలోని కొట్టాయంలో ఉన్న తమ గూడెంకి తీసుకెళ్లి అక్కడి నుంచి హైదరాబాద్‌కు తీసుకువెళతారు. 'అరవణ'ను శాస్త్రీయంగా పారవేసేలా టీడీబీ అధికారులు చర్యలు తీసుకుంటారని తెలిపారు.బియ్యం, బెల్లంతో చేసిన 'అరవణ' శబరిమల అయ్యప్ప ప్రధాన ప్రసాదం. అంతేకాకుండా శమరిమల పుణ్యక్షేత్రానికి ప్రధాన ఆదాయ వనరులలో అరవణ ప్రసాదం ఒకటి. గత ఏడాది 'అరవణ' విక్రయం ద్వారా వచ్చిన ఆదాయం దాదాపు రూ. 147 కోట్లు. ఇది ఆలయ మొత్తం ఆదాయంలో 40 శాతం. కాగా రామ మందిర ప్రతిషా'పన సందరరేగా అయోధ్యలో బయో టాయిలెట్లను ఏర్పాటు చేయడంపై ఐసీఈఎస్ గతంలో వార్తల్లో నిలిచింది.

## మాల్దీవులు దివాలా? స్వరం మార్చి కాళ్ల బేరానికి వచ్చిన మయిజ్జు.. భారత్ విషయంలో అలా ఎప్పటికీ జరగదంటూ..



మాల్దీవులు ప్రస్తుతం ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు.. అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు భారత్‌తో తన సంబంధాలను పునరుద్ధరించుకోవడంలో బిజీగా ఉన్నారు. అందుకే చైనాను పొగిడినా భారత్‌కే ప్రాధాన్యం ఇస్తున్నారు. గత కొన్ని నెలలుగా ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. తమ దేశం నుంచి భారత సైనికులు తిరిగి వెళ్ళిపోవాలని మాల్దీవులు కోరింది. అదే సమయంలో ప్రధాని నరేంద్ర మోడీపై మాల్దీవుల మంత్రులు అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు.భారత్ అవుట్ అన్న నినాదంతో మాల్దీవులలో అధికారం చేపట్టిన మొహమ్మద్ ముయిజ్జు.. తర్వాత చైనాకు దగ్గరగా భారత్ దూరంగా జరుగుతూ వచ్చారు. హిందూ మహాసముద్రంలో భారత్‌కు వ్యూహాత్మక భాగస్వామి అయిన మాల్దీవులు.. చైనాతో సంబంధాలను పెంచుకోవడంపై ఆందోళన వ్యక్తమవుతోన్న నేపథ్యంలో మన దేశంలో అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు అడుగు పెట్టారు. భారత్‌లో తొలిసారి ద్వైపాక్షిక పర్యటన కోసం ముయిజ్జు ఢిల్లీకి చేరుకున్నారు. ఆయన వెంట మాల్దీవుల ప్రథమ మహిళ సాజిదా మొహమ్మద్ కూడా ఉన్నారు. అయితే ముయిజ్జు భారత్‌కు రావడం ఇది రెండోసారి.. కాగా తొలి ద్వైపాక్షిక పర్యటన ఇదే. ప్రధాని మోడీ మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన కార్యక్రమానికి ముయిజ్జు అతిధిగా హాజరయ్యారు.మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు నాలుగు రోజుల పర్యటన నిమిత్తం భారత్ కు చేరుకున్న తర్వాత అతని స్వరం మారినట్లుంది. చైనాకు మద్దతిచ్చే ముయిజ్జు భారత్ పట్ల తన విధేయతను ప్రదర్శించి చైనాకు సందేశం ఇచ్చాడు. భారతదేశ భద్రతకు హాని కలిగించే పనిని మాల్దీవులు ఎప్పటికీ చేయదని ఆయన స్పష్టం చేశారు.మాల్దీవులు ప్రస్తుతం ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు.. అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు భారత్‌తో తన సంబంధాలను పునరుద్ధరించుకోవడంలో బిజీగా ఉన్నారు. అందుకే చైనాను పొగిడినా భారత్‌కే ప్రాధాన్యం ఇస్తున్నారు. గత కొన్ని నెలలుగా ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. తమ దేశం నుంచి భారత సైనికులు తిరిగి వెళ్ళిపోవాలని మాల్దీవులు కోరింది. అదే సమయంలో ప్రధాని నరేంద్ర మోడీపై మాల్దీవుల మంత్రులు అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు.చైనాతో మాల్దీవుల సంబంధాల వల్ల భారత్ భద్రతకు ఎలాంటి ముప్పు వాటిల్లబోదని అధ్యక్షుడు ముయిజ్జు ఆదివారం స్పష్టం చేశారు. టైమ్స్ ఆఫ్ ఇండియా వార్తాపత్రికతో మాట్లాడుతూ.. 'భారత భద్రతకు హాని కలిగించే పనిని మాల్దీవులు ఎన్నటికీ చేయదు. భారతదేశం మాల్దీవులకు విలువైన భాగస్వామి, స్నేహితుడు. తమ సంబంధాలు పరస్పర గౌరవం , ఉమ్మడి ప్రయోజనాలపై ఆధారపడి ఉంటాయని చెప్పారు. తాను అన్ని రంగాలలో ఇతర దేశాలతో తన సహకారాన్ని మెరుగుపరురుచుకుంటానని.. తన చర్యలు తమ ప్రాంతం భద్రత , స్థిరత్వానికి రాజీ పడకుండా చూసుకోవడానికి తాను కట్టుబడి ఉన్నానని వెల్లడించారు.భారత దళాల ఉపసంహరణకు సంబంధించి తీసుకున్న నిరయం గురించి ఎదురైన ప్రశ్నకు ముయిజ్జు బదులు ఇస్తూ దానిని దేశీయ ప్రాధాన్యతగా పరిగణించాలని అన్నారు. మాల్దీవులు, భారతదేశం ఇప్పుడు ఒకరి ప్రాధాన్యతలు ఒకరు, ఒకరి ఆందోళనలను ఒకరు బాగా అర్థం చేసుకున్నాయని చెప్పారు. మాల్దీవుల ప్రజలు ఏం చేయమని కోరారో అదే చేశాను. ఇటీవలి మార్పులు దేశానికి మొదటి స్థానం అనేది తమ విధానమని, భారత్‌తో దీరికాల, విశ్వసనీయ సంబంధానికి విలువ ఇస్తూనే ఉంటామని చెప్పారు. ఇతర దేశాలతో మా సంబంధాలు భారతదేశ భద్రతా ప్రయోజనాలను దెబ్బతీయవని తాను విశ్వసిస్తున్నట్లు బలమైన, వ్యూహాత్మక సంబంధాలను కొనసాగిస్తామని మయిజ్జు అన్నారు.భారత్, మాల్దీవుల మధ్య సంబంధాలు పటిష్టంగా ఉన్నాయని.. తన పర్యటనతో రెండు దేశాల బంధం మరింత బలపడుతుందని చెప్పారు. అప్పు తీర్చలేక మాల్దీవులు దివాళా తీసే దశకు చేరుకుంది. ప్రస్తుతం మాల్దీవుల విదేశీ మారక నిల్వలు 440 మిలియన్ డాలర్లకు పడిపోయాయి. ముయిజ్జు అధ్వర్యంలో పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ గత సంవత్సరం "ఇండియా అవుట్" ప్రచార పతాకాన్ని ఎగురవేసి అధికారంలోకి వచ్చారు. ఇటీవల అమెరికా పర్యటనకు వెళ్లిన ఆయన.. మాల్దీవుల్లో విదేశీ దళాలు ఉండడంతో తనకు ఇబ్బంది ఉందని.. అయితే తాను ఏ దేశానికి వ్యతిరేకం కాదని చెప్పారు.

## మాజీ ఎమ్మెల్యేను కలిసిన నూతనంగా ఎన్నికైన సంజయ్ గాంధీ నగర్ బస్తి అసోసియేషన్ సభ్యులు



**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) అక్టోబర్ 07 :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ 127 డివిజన్ పరిధిలోని సంజయ్ గాంధీ నగర్ (గుబురు గుట్ట) కాలనీ అసోసియేషన్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సభ్యులు ఈరోజు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ షాపూర్ నగర్ లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. బస్తీ ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎన్నికైన బండారు  నారాయణతో పాటు ఇతర సభ్యులను మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ అభినందించి, ఘనంగా సత్కరించారు. సంక్షేమ సంఘాల తోటే బస్తీల అభివృద్ధి సాధ్యమవుతుందని, బస్తీల్లో ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారంతోపాటు బస్తీ అభివృద్ధికి తాను కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ వారికి హామీ ఇచ్చారు.వివిధ బస్తీలు, కాలనీల నుండి పలువురు దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పలు ఆహ్వాన పత్రికలను మాజీ ఎమ్మెల్యే అందజేశారు.ఈ కార్యక్రమంలో సంజయ్ గాంధీ నగర్ కాలనీ అసోసియే షన్ నూతన అధ్యక్షులు బండారు నారాయణ, సభ్యులు రమేష్, రాజు, పరమేష్, గంగా, వెంకటేష్, కిరణ్, రాజేష్, సోహెల్, సుధీర్, మహేష్ యాదవ్, చిన్న, దుర్గేష్, కిరణ్, శ్రీకాంత్, బాలు, అబ్రహం, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యరథి జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు



**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) అక్టోబర్ 07 :**చింతల్ లోని భాగ్యరథి జూనియర్ కళాశాలలో ఐదవ రోజున బతుకమ్మ వేడుకను జరుపుకున్నారు.విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి అలరించారు. ఆటపాటలతో సాంప్రదాయ వేషాధారణతో బతుకమ్మల చుట్టూ తిరుగుతూ గౌరీదేవిని పూజించారు.విద్యార్థులు బతుకమ్మలను నిమజ్జనం చేసి ఒకరినొకరు తాము తెచ్చుకున్న సద్దులను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు ఎన్. వెంకట్ రెడ్డి, సిహెచ్.గోవిందరెడ్డి, జి.రమేష్ బాబు, కె. రామకృష్ణ ,ఎన్.జై శంకర్ గౌడ్ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## కోమటికుంటలో వాసవి అక్రమ నిర్మాణం కూల్చివేయాలి



**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) అక్టోబర్ 07 :** కుత్బుల్లాపూర్ బాచుపల్లి వాసవి కన్స్ట్రక్షన్ కోమటి కుంట ఎఫ్ టి ఎల్ మరియు బఫర్ జోన్ లో వచ్చిన 8 ,9 బ్లాక్ల చెరువు స్థలం బదులుగా వేరే భూమి ఇవ్వడానికి చట్టారిత్యా చెల్లదు కావున, తక్షణమే కలెక్టర్ ఉత్తర్వులను విరమించుకొని, చెరువులోపల నిర్మాణాలను కూల్చివేసి చెరువును కాపాడాలని వక్ఫ్ బోర్డు భూములంటూ రిజిస్ట్రేషన్ నిషేధం తక్షణమే ఎత్తివేయాలి కుత్బుల్లాపూర్ పరిధిలో సర్వేనెంబర్ 58 నుంచి 226 వరకు సరైన సమాచారం లేకుండా వక్ఫ్ బోర్డు భూముల అంటూ ఎస్ ఆర్ ఓ నిషేధిత జాబితాలో ప్రతి సర్వే నెంబర్లు 41 గుంటలు పెట్టడంపై తక్షణమే విరమించుకోవాలని పర్సనల్  కలెక్టర్కు విజేందర్ రెడ్డి కి ఫిర్యాదు చేశారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యామాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు )  అక్టోబర్ 07 :**నేడు నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి . పట్టణంలోని శివాజీ నగర్ రవీంద్ర నగర్ లో మరియు పాతబస్తీ నెహ్రూ గంజిలో ఏర్పాటుచేసిన దుర్గా భవాని మాత.. విగ్రహాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యామాలలో పాల్గొన్నారు ..ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ అమ్మవారు ఎంతో నిష్టతో నిబద్ధతతో, భక్తితో దుర్గా నవరాత్రి ఉత్స వాలను ఆచరిస్తారని వారికి  ప్రజలందరికీ కూడా అమ్మ వారు తమ చల్లని చూపులతో  ఆయురారోగ్యాలు ప్రసా దించాలని కోరుకుంటున్నామని వారు తెలియచేశారు. నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్,మందడి సైదిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్,మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయ కులు మెరుగు గోపి, పట్టణ పార్టీ కార్యదర్శి కాసం శేఖర్, తల్లం గిరి, అవినాష్, రమేష్, మాతంగి లింగస్వామి, కిరాణా అసోసియేషన్ అధ్యక్షులు సింగిరికొండ శ్రీనివాస్, చక్రి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో చోరీ అయిన 104 మొబైల్ లు స్వాధీనం






## www.ceir.gov.in CEIR అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలి.)

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 07 :**సెల్ ఫోన్  పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని CEIR ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ గారు అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పోగొట్టుకున్న, చోరి గురైన 104 మొబైల్ ఫోన్లను ( సుమారు 20 లక్షల విలువగల ) స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి CEIR వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. CEIR వెబ్సైట్లో వినియోగదారులు వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్  ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఒక ఆర్ ఎస్ ఐ, హెడ్ కానిస్టేబుల్, ఇద్దరు కానిస్టేబుల్ లతో ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరగిందని అన్నారు.  ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 601 ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని అన్నారు. CEIR ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. పోయిన సెల్ ఫోన్ పట్ల  అశ్రద్ధ చేస్తే ఫోన్లలో ఉన్న వ్యక్తిగత ఆధారం గురించి నష్టాన్ని కాజేస్తుందన్నారు. ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. దొంగిలించిన ఫోన్లను నేరాలకు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ CEIR వెబ్సైట్లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. అదే విదంగా ఎవరైనా సెకండ్ హాండ్ ఫోన్ లు కొనే ముందు అప్లికేషన్లో అట్టి ఫోన్ యొక్క వివరాలను అనగా IMEI నంబర్లు నమోదు చేసి చెక్ చేసుకోవాలని తద్వారా అట్టి ఫోన్ ఆ ఫోన్ యొక్క స్టేటస్ తెలుస్తుంది అన్నారు. అదేవిధంగా ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా సాంకేతికతను ఉపయోగించి మొబైల్ ఫోన్లో రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ CEI% టీం RSI కృష్ణ, హెడ్ కానిస్టేబుల్ మహుముద్ , కానిస్టేబుల్ లు అజర్, యాకూబ్, మల్లేశం లను జిల్లా ఎస్పీ గారు అభినందించి ప్రశంస పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు తమ యొక్క ఫోన్ పోయినా విధానాన్ని వారు ఫోన్ పోయినప్పుడు అవలంబించిన విధానాన్ని తెలియజేశారు.సాంకేతికతను  ఉపయోగించి పోయిన సెల్ఫోన్లను తిరిగి కనిపెట్టి తమకు ఇచ్చినందుకు బాధితులు ఎస్పీ గారికి చాలా  ఆనందంతో కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ , %జజు×=% టీం హెడ్ కానిస్టేబుల్ మహుముద్ , కానిస్టేబుల్ లు మల్లేశం ,అజర్ యాకూబ్ పాల్గొన్నారు.

# నకిలీ బ్యాంక్ అధికారులుగా చెలామణి అవుతున్న 8 మంది అరెస్ట్



**నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 07 :**నకిలీ బ్యాంక్ అధికారులుగా చెలామణి అవుతున్న 8 మంది అరెస్ట్ చేశారు పోలీసులు. వివరాల్లోకి వెళితే...నకిలీ బ్యాంక్ అధికారులుగా చెలామణి అవుతూ రైతులను మరియు వ్యాపారస్తులను మభ్యపెడుతూ తక్కువ వడ్డీ రేటుకి రుణాలు ఇప్పిస్తామని మోసం చేస్తున్న నిందితులను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడు తూ..మొత్తం 7 మండలాలకు చెందిన 28 మంది రైతులను  మోసం చేశారని,అమాయక రైతుల వద్ద నుండి దాదాపు 26 లక్షల రూపాయలు వసూలు చేసిన నిందితులను అరెస్టు చేశామని అన్నారు. నిందితుల వివరాలను జిల్లా ఎస్పీ వెల్లడించారు. వెలుగూడెం గ్రామానికి చెందిన కట్టెబోయిన పరమేష్, వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన మమ్ముల జ్యోతి స్వరూప్ , షేక్ వజీర్ పరారీలో ఉన్నాడు, కొండా శ్రీను, గోగుల సురేశ్, చిలుముల సైదులు, పల్లెబోయిన నాగరాజు, ముప్పిడి సైదులు అనే 8 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. జిల్లాలో గత కొంత కాలంగా నకిలీ బ్యాంక్ అధికారులుగా చెలామణి అవుతూ రైతులకు వద్దకు వెళ్లి వారి యొక్క భూములను తనఖాగా పెట్టుకొని తక్కువ వడ్డీ రేట్లకే బ్యాంక్ నుండి ఎక్కువ మొత్తంలో రుణాలు ఇప్పిస్తామని, వివిధ బ్యాంకల్లో పనిచేస్తున్న అధికారులుగా నటిస్తూ నల్గొండ జిల్లాలోని పెద్దవూర, తిరుమలగిరి (ఎస్), నిడమానూర్, నేరేడుగొమ్ము, దేవరకొండ మరియు పిఏ పల్లి మండలాలలోని అమాయక రైతుల నుండి రుణాలు ఇవ్వుటకు ముందుగా రైతుల వద్ద నుండి లక్షల్లో డబ్బులు వసూలు చేసుకొని మరియు హాలియా మండలంలోని ఒక వ్యాపారికి  సోషల్ వెల్ఫర్ నుండి ఆదిక మొత్తంలో లోన్ ఇప్పిస్తామని నమ్మించి ఇప్పించకుండా ఒక ముఠాగా ఏర్పడి మోసము చేస్తున్న నిందితులను పెద్దవూర పోలీసు వారు పట్టుకొని వారి నుండి ప్రస్తుతానికి  ఒక లక్షా అరవై అయిదు వేల రూపాయలు మరియు రైతుల నుండి వారు తీసుకున్న పట్టాదారు పాసుపుస్తకాలు మరియు అగ్రీ మెం ట్ డాక్యుమెంట్ లను స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్ కి తరలిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

# కాలువలో అంగన్వాడీ టీచర్ గల్లంతు

## ఆదుకోవాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కు వినతి

**నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 07 :**నాగార్జునసాగర్ ఎడమ కాలువలో రావువారిగూడెం అంగన్వాడీ టీచర్ అనూష ప్రమాదశాత్తు పడి మృతి చెందింది. ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని ఏఐటియుసి సిఐటియు ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కు మెమోరాండం ఇవ్వటం జరిగింది.నాగార్జునసాగర్ ఎడమ కాలువలో రావువారిగూడెం అంగన్వాడీ టీచర్ అనూష ప్రమాదశాత్తు పడి మృతి చెందింది. ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని ఏఐటియుసి సిఐటియు ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కు మెమోరాండం ఇవ్వటం జరిగినది.ఈ సందర్భంగా ఏఐటియుసి, సిఐటియు నాయకులు మాట్లాడుతూ రావువారి గూడెం అంగన్వాడీ టీచర్ టి అనూష కామేపల్లిలో అంగన్వాడి సెంటర్ కు ఇన్చార్జిగా పనిచేస్తూ విధులు నిర్వహిస్తూ తిరిగి వస్తున్న సందర్భంలో ప్రమాదవశాత్తు సాగర్ కాలులో పడి చనిపోయిందన్నారు.ఆమెకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నదని, రావువారిగూడెం అంగన్వాడి సెంటర్లో టీచర్ గా విధులు నిర్వహిస్తూ సిడిపిఓ ఆదేశానుసారంగా కామేపల్లి గ్రామంలోని అంగన్వాడి సెంటర్ కు అదనంగా బాధ్యతలు నిర్వహిస్తున్నది. విధి నిర్వహణలో భాగంగా ఈనెల 5వ తేదీన అంగన్వాడి సెంటర్లో బతుకమ్మ సంబరాలు నిర్వహించి తిరిగి రావువారి గూడెం వస్తున్న సందర్భముగా ప్రమాదవశాత్తు సాగర్ కాలలో పడి కొట్టుకుపోయి చనిపోయినది. ఆమె కుమారునికి, కూతురుకి ప్రభుత్వం బాధ్యత వహించి వారి చదువులకయ్యే ఖర్చు ప్రభుత్వమే భరించాలన్నారు.అదే విధంగా ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. ఆమె మీద ఆధారపడి కుటుంబం నడిచేది అని, ఆ కుటుంబం దిక్కు తోచని పరిస్థితిలో ఉందన్నారు. ఆ



కుటుంబానికి ప్రభుత్వం వైపు నుంచి 20 లక్షల రూపాయలు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బంటు వెంకటేశ్వర్లు, ఎండి సయ్యద్, సిఐటియు నాయకులు మల్లు గౌతమ్ రెడ్డి, ఏఐటీయూసీ అంగన్వాడీ రాష్ట్ర కమిటీ సభ్యులు సూచిత, రాష్ట్ర కమిటీ సభ్యురాలు బైరెడ్డి రాణి, సబితా, భవాని, సక్కు, వనజ, వజ్రమ్మ, సిఐటియు అంగన్వాడి నాయకులు సైదమ్మ పార్వతి, రాధా బాయ్, అరుణ ధనలక్ష్మి మాధవి, అలివేలు, బాయ్, అరుణ ధనలక్ష్మి మాధవి, అలివేలు, లక్ష్మీ, లలిత తదితరులు పాల్గొన్నారు

# మౌలిక సదుపాయాల కల్పనలో మున్సిపల్ పాలకవర్గం విఫలం




**నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 07 :**నల్లగొండ పట్టణంలో రోడ్లు మరియు ఇతర మౌలిక సదుపాయాల కల్పనలో మున్సిపల్ పాలకవర్గం విఫలమైందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, పట్టణ కార్యదర్శి ఎండి సలీం ఆరోపించారు. డాక్టర్స్ కాలనీ 43వ వార్డు సిపిఎం శాఖా మహాసభ సిద్దార్థ కాలేజీలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్గొండ పట్టణంలో సుమారు 20వేల మంది ఇండ్లు లేని పేదలు నివసిస్తున్నారని వారికి 120 గజాల స్థలం ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు, కేంద్ర ప్రభుత్వం 5లక్షలు ఇంటి నిర్మాణానికి మొత్తం  10 లక్షలు ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు. పట్టణంలో ఆగిపోయిన బస్టాండ్ నుండి స్టేడియం వరకు, అంబేద్కర్ విగ్రహం నుండి బిటిఎస్ వరకు రోడ్డు విస్తరణ పనులు, విలీన ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయించి వెంటనే పనులు పూర్తి చేయాలని, లాటరీ ద్వారా ఎంపిక చేసిన 552 డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు వెంటనే స్వాధీన పరచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యా వైద్యం ప్రజలకు ఉచితంగా అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. పట్టణంలో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాలకు డాక్టర్లను, సంబంధించిన సిబ్బందిని నియమించాలని, సరిపడా మందులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా పట్టణంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం గా ఉండడం దోమలు పెరగి  మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా లాంటి వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మహాసభల ప్రారంభానికి ముందు నటరాజ్ థియేటర్ ఎదురుగా  సిపిఎం జెండాను సిపిఎం సీనియర్ నాయకులు ఊట్కూరి నారాయణరెడ్డిలి ఆవిష్కరించారు అనంతరం సిపిఎం అఖిలభారత కార్యదర్శి సీతారాం ఏచూరి, పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య,  సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు అనంతరామ శర్మ, రాసమల్ల రామచంద్రం, శాఖ సభ్యులు గడ్డం రాములు, గనిపెల్లి ముత్తమ్మ, భీమనపల్లి అంజయ్య లకు సంతాపం వ్యక్తం చేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం 43 వ వార్డు శాఖ కార్యదర్శిగా కుంభం కృష్ణా రెడ్డి మహిళా శాఖ కార్యదర్శిగా కుంభం లక్ష్మమ్మ తిరిగి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 43వ వార్డు సీపీఎం శాఖ సభ్యులు మేక రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు జిల్లా కమిటీ సభ్యులు ఊట్కూరి నారాయణరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ , పట్టణ కమిటీ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి, సలివోజు సైదాచారి, శాఖ సభ్యులు గనిపల్లి రాములు,సల్లోజు విష్ణుమూర్తి, మునెమ్మ, లక్ష్మమ్మ రామకృష్ణారెడ్డి,సాకే వెంకటేశ్వర్లు, గడ్డం వెంకన్న, నాయిని నరసమ్మ, చెరుపలి శివమ్మ, వెంకన్న, గొట్టిముక్కుల పుల్లయ్య ,రేఖల సుగుణమ్మ , గంట్ల నరసింహా, కత్తుల ముత్తయ్య,కలెట్ల వెంకన్న,బట్టు నిర్మల తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్



**నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 07 :** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యల ను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ రోజు వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# ఆటల్లో జిల్లాను ముందుంచాలి - ఎమ్మెల్యే పాయల శంకర్

**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 07 :** ఆటలో జిల్లాను ముందు ఉంచాలని అందుకు అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్ అన్నారు సోమవారం సీఎం కప్ టార్చ రాన్ ను సాగనంపుతూ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు పెద్దపీట వేస్తున్నాము అన్నారు.. కే లో ఇండియా కేంద్రాల ఏర్పాటు ద్వారా స్థానికంగా క్రీడాకారులను వెలుగులోకి వస్తున్నాయన్నారు సీఎం కప్ క్రీడా పోటీల వల్ల గ్రామీణ ప్రాంతం నుంచి క్రీడాకారులకు అవకాశాలు మెరుగయ్యాయని తెలిపారు ఇటీవలే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఆటలలో అభివృద్ధి కోసం బడ్జెట్ పెంచడం ఎస్ జి ఎఫ్ క్రీడలను నిధులు కేటాయించడం.. అభినందనీయం అన్నారు జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ... రాష్ట్ర ప్రభుత్వం క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు చేయడంతో క్రీడారంగం దశ మారుతుందన్నారు క్రీడాకారులకు రెండు శాతం రిజర్వేషన్ తల్లిదండ్రు తమ పిల్లలను ఆటల్లో ప్రోత్సహించాలని కోరారు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం మాట్లాడుతూ... జిల్లాలో సీఎం కప్ పోటీలలో పండగ వాతావరణం నెలకొందని విద్యార్థుల పోటీలకు ఎప్పటికప్పుడు అన్ని విధాలుగా సహాయం చేస్తామని.. కార్యక్రమంలో క్రీడాకారులు కే పార్థసారథి ముకుందరావు తదితరులు పాల్గొన్నారు




# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 07 :** ఆపదలో ఉన్నవారికి ఆస్పత్రి ఖర్చుల కు ఎంతో కొంత ఆర్థిక సాయం అందించేందుకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్నామని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 42 మందికి సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ పథకంలో చికిత్సలు చేయించుకున్న, అర్హులు కాకున్నా, వారికి అదనంగా ప్రవేట్ ఆసుపత్రులలో లక్షలు ఖర్చు అయ్యాయన్నారు. వారికి ఎంతో కొంత ఆర్థిక సాయం అందించేందుకు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశామన్నారు. పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రిలలో వెళ్ళినప్పుడు పూర్తిస్థాయిలో చికిత్స అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అనేకసార్లు అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించడం జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంకు వచ్చిన తర్వాత ఆరోగ్యశ్రీ ఐదు లక్షల నుంచి పది లక్షల వరకు పెంచుతామని హామీ ఇచ్చిన ప్రకారం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ ఏ ఒక్క ఆసుపత్రిలో కూడా ఆరోగ్యశ్రీ కి సంబంధించిన రూపాయలు 10 లక్షలు అమలు కాలేదు అన్నారు. ప్రభుత్వమే వైద్యం భారాలను మోయాలన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు లాలమన్న రఘుపతి ఆకుల ప్రవీణ్. కృష్ణ యాదవ్ .గోర్ల రాము. భీమ్సేన్ రెడ్డి . శివ.రాజు.బుమ రెడ్డీ. తదితరులు ఉన్నారు

# ఒకే రాష్ట్రం ఒకే కార్డు'తో బహుళ ప్రయోజనాలు

## - కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు

**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 07 :** గతంలో ఏ ప్రభుత్వము చేపట్టని విధంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, మహిళా సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాలుగా కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ... ప్రతి సంక్షేమ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకొని ప్రభుత్వం నుంచి వచ్చే ఫలాలు అర్హులైన పేదలకు మాత్రమే అందించడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తుందన్నారు. గత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉండి కూడా ప్రజలకు రేషన్ కార్డులను ఇవ్వలేక పోయిందని అన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను తమ ప్రభుత్వం చేయకుండా ప్రజా పాలనను ప్రజలకు అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న కుటుంబ డిజిట్ కార్డులో ఇంటి మహిళే యజమాని అని, ఒకే కార్డులో రేషన్, ఆరోగ్య, ఇతర పథకాల వివరాలు పొందుపరచనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా కొన్ని గ్రామాలు పట్టణాలు నగరాలను ఎంపిక చేసి డాటా ఆధారంగా కుటుంబాల నిర్ధారణ జరుగుతోందని తెలిపారు. కుటుంబ డిజిటల్ కార్డులో మహిళనే ఇంటి యజమానిగా గుర్తిస్తారని, ఇతర కుటుంబ సభ్యుల పేర్లు, వారి వివరాలు కార్డు వెనుక ఉంటాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారని అన్నారు. ప్రస్తుతం ఉన్న రేషన్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఐటీ, వ్యవసాయ, ఇతర సంక్షేమ పథకాల్లోని డాటా ఆధారంగా కుటుంబాల నిర్ధారణ జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వం హాయంలో అనర్హులకు కూడా రేషన్ కార్డులు మంజూరు చేశారని, దీనివల్ల



ప్రజాధనం దుర్వినియోగం అయ్యిందని తెలిపారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం అర్హులైన పేదలకు మాత్రమే రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, అన్ని రకాల సంక్షేమ పథకాలను అందించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. దరఖాస్తులు చేసుకున్న వాటిపై సమగ్ర పరిశీలన జరిపి అర్హులకు సంక్షేమ పథకాలను అందిస్తుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# 50 లక్షలకుపైగా నిధులతో దుర్గామాత ఆలయం నిర్మాణం





**నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 07 :** ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనె ప్రశస్తి పొందిన బ్రహ్మంగారి గుట్టపై వెలసిన దుర్గామాత పూజలు అందుకోనుంది.బెజవాడ కనకదుర్గమ్మ మాదిరిగానే బ్రహ్మంగారి గుట్ట పై వెలసిన అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఆదివారం నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పట్టణంలోని పలు ప్రదేశాల్లో నిర్వహిస్తున్న దుర్గాభవాని నవరాత్రోత్సవ ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్థానిక రాక్ హిల్స్ కాలనీలో పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్,కమిటీ సభ్యులు,పెద్ద ఎత్తున అత్యంత ఆకర్షణీయ సెట్టింగ్ లతో ఏర్పాటుచేసిన భవాని మాత విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు స్వయంగా దాతగా అన్నప్రసాద వితరణ కార్యక్ర మంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ.. నల్గొండ పట్టణంలోనే అత్యంత వైభవంగా రాక్ హిల్స్ లోని దుర్గా మాత నవరాత్రి ఉత్సవాల వేడుకలు నిర్వహిస్తున్నందుకు కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని, అమ్మవారి కృపకు వాళ్లంతా పాత్రులు అవుతారని, ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి దుర్గా భవాని ఆశీస్సులు ఉంటాయని తెలియజేశారు. బ్రహ్మంగారి గుట్టపై ఉన్న దుర్గామాత.. ఆలయాన్ని.. 50 లక్షల రూపాయలతో తాను నూతన నిర్మాణం చేస్తానని గతంలో వాగ్దానం చేశానని... 50 లక్షలే కాకుండా అంతకు ఎక్కువైన మొత్తాన్ని వెచ్చించి ఉమ్మడి నల్గొండ జిల్లాలోనె అమ్మవారి ప్రాసెస్తానికి తెలియజేసే విధంగా వేలాదిమంది భక్తులు దర్శించుకునే విధంగా ఆలయాన్ని తీర్చిదిద్దు తామని.. బెజవాడలోని దుర్గమ్మ మాదిరిగా... అమ్మవారు బ్రహ్మంగారి గుట్టపై పూజలు అందుకుంటారని తెలియజేశారు. అంతకుముందు కంచర్ల ఏడవ వార్డు ఏం దుప్పలపల్లి రోడ్డు లో స్థానిక కౌన్సిలర్ మారగోని భవాని గణేష్ ఆధ్వర్యంలోను పద్మా నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఏర్పాటుచేసిన భవాని మాత విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమా లలో రాష్ట్ర కల్లుగీత కార్పోరేషన్ మాజీ చైర్మన్, కటికం సత్తయ్య గౌడ్, నల్గొండ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, చీర పంకజ్ యాదవ్, నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్ కౌన్సిలర్ మారగోని భవాని గణేష్ మాజీ కౌన్సిలర్లు రావుల శ్రీనివాసరెడ్డి, మెరుగు గోపి,రేగట్ట మహేందర్రెడ్డి,రాపోలు వెంకటేశ్వర్లు,వివేక్ రెడ్డి,మరియు వందలాదిగా భక్తులు అన్నదాన కార్యక్రమంలో తదితరు లు పాల్గొన్నారు.

# నవరాత్రి అన్నదాన కార్యక్రమంలో బతుకమ్మ ఉత్సవాలు




**మద్దూర్ ( మనవెలుగు ) అక్టోబర్ 07 :** మద్దూరు మండలం మోమినాపూర్ గ్రామంలో మన వెలుగు రిపోర్టర్ మేకల విష్ణుమూర్తి ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, అందరూ కలిసి ఇట్టి కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది. అదేవిధంగా గ్రామ ప్రజలు, గ్రామ మహిళలు, చిన్నారులు, అందరు కలిసి.రాత్రి సమయంలో ఊరి మధ్యలో బతుకమ్మను ఉంచి నృత్యాలు గర్భా ఆటలు అందరూ కలిసి సంతోషంగా జరుపుకోవడం జరిగింది

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కొరకుప్రజావాణి కార్యక్రమం


## - ప్రజావాణి లో ఆయా శాఖల జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరవ్వాలి

## - జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 07 :** సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్య క్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన 82 మంది దరఖా స్తుదారులు దరఖాస్తులు సమర్పించారని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. అట్టి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా గ్రీవెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తుల పై అధికారులతో మాట్లాడుతూ.... వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల అర్జీలను పరిశీలించి తక్షణమే పరిష్కరించా లని ఆన్నారు. ఈ రోజు అర్జీ సమర్పించిన మల్టీ పర్పస్ వర్కర్ల జీతాలు రెండు మూడూ రోజుల్లో ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని డిపివో ని ఆదేశించారు. ప్రజావాణి లో కొంతమంది జిల్లా అధికారులు సంజయ్ గాంధీ పాల్ టెక్నిక్, లైబ్రరీ, కమర్షియల్ టాక్స్, తదితర శాఖల అధికారులు గైర్హాజర్ కావడంతో , తప్పనిసరిగా ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజాఫిర్యాదులలో హాజరు కావాలని ఆదేశించారు.టీచర్ల నియామక పత్రాలు హైదారాబాద్ లో సీఎం చేతుల మీదుగా తీసుకొను న్నందున ఆర్టీసీ బస్ ఏర్పాటు చేయాలని డీఎం ను ఆదేశించారు.అనంతరం పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తు పై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొని త్వరగా పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి కార్య క్రమంలో ఎక్కువగా విద్యుత్, మహిళా శిశు సంక్షేమశాఖ, వైద్యం, పెన్షన్, రుణమాఫీ, టీచర్స్ లకు సంబంధించిన 82 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# సుభాష్ నగర్ లో ప్రత్యేక పూజలు అందుకుంటున్న దుర్గా మాత



**ఆదిలాబాద్ ( మన వెలుగు ) అక్టోబర్ 07 :** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో స్థానిక సుభాష్ నగర్ కాలనీ లో హిందూ వాహిని దుర్గా మాతా మండపం లో ప్రత్యేక పూజలు అందుకుంటున్న నవ దుర్గా మాతా...ఈ సందర్భంగా పురోహితులు మాట్లాడుతూ... దుర్గా దేవి నవరాత్రుల సందర్భంగా దుర్గా మాతా కు నిత్యం ఉదయం,రాత్రి పూట .. దూప దీప నైవేద్యాలు సమర్పించి..హెూమా కార్యక్రమాలు నిర్మించడం జరుగుతుందని తెలిపారు. దుర్గా మాతా మండపం నిర్వాహకులు చక్కటి ఏర్పాట్లు చేశారు.

# జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 07 :** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా, సెకండ్ బెటాలియన్ కమాండెంట్ నితిక పంత్ దంపతులు, జిల్లా ఎస్పీ గౌష్ ఆలం కుటుంబ సభ్యులు, జిల్లా ఫారెస్ట్ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్ కుటుంబ సభ్యులు, జిల్లా పోలీసు సిబ్బంది తదితరులు.

## గ్రామపంచాయతీ లో నిధులు

## దుర్వినియోగం

## - డిఎల్పిపిఓ విచారణ, రికార్డులు స్వాధీనం



**నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 07 :** నల్గొండ జిల్లా మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలోని త్రిపురారం మండలం పెద్దదేవులపల్లి గ్రామపంచాయతీలో 15వ ఫైనాన్స్ నిధులు దుర్వినియోగం పై మిర్యాలగూడ డి ఎల్ పి ఓ రాఘవరావు విచారణ చేశారు. గ్రామపంచా యతీ రికార్డులను స్వాధీనం చేసుకున్నారు.నల్గొండ జిల్లా మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలోని త్రిపురారం మండలం పెద్దదేవులపల్లి గ్రామపంచాయతీలో 15వ ఫైనాన్స్ నిధులు దుర్వినియోగం పై మిర్యాలగూడ డి ఎల్ పి ఓ రాఘవరావు విచారణ చేశారు. గ్రామపంచాయతీ రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. వివరాల ప్రకారం.. గత నెల 23వ తేదీన గ్రామానికి చెందిన యువకుడు ఇరిగి క్రాంతి కుమార్ జిల్లా కలెక్టర్ కు గ్రామపంచాయతీ 15 ఫైనాన్స్ నిధుల విషయంపై దుర్వినియోగం జరిగిందని ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిఎల్పిఓ రాఘవరావు గ్రామపంచాయతీ కార్యాలయంలో విచారణ జరిపి రికార్డులను స్వాధీనం చేసుకున్నారు గ్రామపంచా యతీ సిబ్బందికి మూడు నెలలుగా జీతాలు ఇవ్వకపోవ డంతో సిబ్బంది జీవితాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.

## సామాన్యుడికి ధర పుట్టిస్తున్న

## కూరగాయల ధరలు



**హైదరాబాద్ ( మన వెలుగు ) అక్టోబర్ 07 :** అకాల వర్షాల వలన మార్కెట్లో కూరగాయల ధరలు ఆకాశన్నంటుతున్నాయి. దీంతో పేద,మధ్య తరగతి ప్రజలపై పెను భారం పడుతోంది. వారి స్తోమతలో కూరగాయలు కొనలేని పరిస్థితి నెలకొంది.మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు సైతం విపరీతంగా పెరగడంతో పూట గడవని స్థితిలో ఉన్నారు.ఇప్పుడు కూరగాయాల ధరలు పెరగడంతో జనాలు ఒక్కసారిగా అవాక్కవుతున్నారు. కొందరైతే కూరగాయాల కొనేందుకు ధైర్యం రాక ఉట్టిచేతులతో ఇంటి దారి పడుతున్నారు. ధరలు ఎప్పుడు తగ్గుతాయా అని ఆశగా ఎదురుచూస్తున్నారు. వర్షాల వలన దిగుబడి తగ్గడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. ఈ క్రమంలో కూరగాయాల ధరలు ఏకంగా రూ.100 కు చేరువలో ఉన్నాయి. ఇప్పటికే టమోటా రూ.100 పలుకుతోంది. ఏపీ, తెలంగాణలో గత వారం ఉల్లి కేజీ రూ.60 ఉండగా.. ఇప్పుడు రూ. 80కి చేరింది. టమోటా గతవారం కేజీ రూ.80 నుంచి 90 మధ్యలో ఉండగా, కొన్ని ప్రాంతాల్లో రూ.100 పలుకుతుండగా మరికొన్ని ప్రాంతాల్లో రూ. 80 నుంచి 90 మధ్య పలుకుతోంది. దసరా పండుగ నాటికి అన్ని కూరగాయాలు రూ.100 చేరువ కావొచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం

## నరేందర్ రెడ్డి పాదయాత్ర



**నారాయణ పేట ( మన వెలుగు ) అక్టోబర్ 07 :** రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఫార్మా బాధిత రైతులకు మద్దతుగా పాదయాత్ర చేస్తున్నట్లు పట్నంనరేందర్ రెడ్డి తెలిపారు. ఫార్మా కంపెనీ లు మా కొడంగల్ నియోజకవర్గం కి వద్దు ముందు నువ్ ఇచ్చిన 6 గ్యారంటీ లు అమలుచేయాలని అన్నారు.ఈ నెల 9 వ తేదీన పోలేపల్లి ఎల్లమ్మ దేవస్థానం దగ్గర ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని హకింపెట్,ఆర్ బి తండా,లాగచర్ల,దూద్యల్ వరకు మహా పాద యాత్ర జరుపుతున్నామని అన్నారు. ఈ పాదయాత్ర కార్యక్రమం నకు మాజీ మంత్రి వర్యులు శ్రీనివాస్ గౌడ్,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, పాల్గొంటారని అన్నారు.ఎక్కడో హైదరాబాద్ లో ఉన్న ఫార్మా ను తెచ్చి మా రైతులను ఆగం చేయకు గోస పడనియకు హైదరాబా ద్ లోని మహేశ్వరం లో 14000 ఎకరాల భూమి ఉంది కదా ఇక్కడి ప్రజలు పండించే భూమి తీసుకొని ఫార్మా కంపెనీల విషం మా గ్రామాలపై చల్లకు ముందు నువ్ చెప్పినట్టు గా ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తామని అన్నారు కదా అది ఇంకా ఆ రుణమాఫీ పూర్తి కాలేదు, రుణమాపీ రైతులకు పూర్తిగా అమలు పరుచు, రెండు లక్షలు పై బడిన రైతులు పై డబ్బులు కడితే వారం రోజుల్లో మాపి చేస్తానని అన్నావ్ అది చై అలాగే రైతు భరోసా మరియు పెన్షన్లు, మహిళలకు 2500 అని అన్నారు. రేవంత్ రెడ్డి నువ్ వచ్చిన 10 నెళ్ళలోనే తెలంగాణ కు ఏం చేశావ్ ని సొంత నియోజకవర్గం కొడంగల్ కు ఏం చేశావ్,ఏ ఒక్క పని కూడా జరగలేదు అన్నారు.రైతుల తరపున కొడంగల్ ప్రజల తరపున మేము ఉన్న నువ్ 6 గ్యారంటీలు ఇచ్చే వరకు ఫార్మా ఆపే వరకు నిరసన సెగలు తగులుతూ ఉంటాయి అని మీడియా సమావేశం లొ పట్నం నరేందర్ రెడ్డి తెలిపారు.

## రోజూ పెరుగు ఆరోగ్యం మెరుగు

మన రోజువారీ ఆహారంలో అనాదిగా వాడుకలో ఉన్న పాల ఉత్పత్తి పెరుగు. ఇంట్లో తోడుపెట్టుకుని తయారు చేసుకున్న పెరుగుతో శరీరానికి ఒనగూరే ప్రయోజనాలు ఎన్నో. అంతేకాదు, చర్మం, వెంట్రుకల ఆరోగ్యానికి పెరుగు గొప్ప ఉపకారి. పెరుగు రోగ నిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. ఎముకలు, దంతాలను పటిష్ఠం చేస్తుంది. శరీర బరువు సమతూకంలో ఉండటానికి రోజువారీ ఆహారంలో పెరుగును భాగం చేసుకుంటే మంచిది.పాల నుంచి వచ్చే ఉప ఉత్పత్తి పెరుగు. కాబట్టి, ఇందులో కాల్షియం, విటమిన్ బి-2, విటమిన్ బి-12, పొటాషియం, మెగ్నీషియం లాంటి ఎన్నో అత్యవసరమైన పోషకాలు ఉంటాయి. పైగా పాలకంటే కూడా సులువుగా అరిగిపోతుంది.సజీవ బ్యాక్టీరియా సమృద్ధంగా ఉండే పెరుగు గొప్ప ప్రొబయోటిక్ ఆహారం. ఇది మంచి బ్యాక్టీరియా కావడంతో పేగుల పనితీరు మెరుగుపడటానికి, మంటగా ఉన్న జీర్ణవ్యవస్థ చల్లబడటానికి, గడబిడగా ఉన్న కడుపును శాంతపరచడానికి ఎంతో ఉపకరిస్తుంది.

# ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల బీసీలకు తీరని అన్యాయం.

## 6 శాతం ఉన్నోళ్లకు

## 10 శాతం రిజర్వేషన్లా..?

**నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 07 :** తెలంగాణ రాష్ట్రంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అమలు వల్ల బీసీ,ఎస్సీ,ఎస్టీ లకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ ఆవేదన వ్యక్తంచేశారు. ఆదివారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం సందర్భంగా కట్టెకోలు దీపెందర్ మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం ప్రకటించిన డీఎస్సీ ఫలితాలలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈడబ్ల్యూఎస్" అంటే ఉన్నత కులాల్లో ఆర్థిక వెనుకబాటు ఆధారంగా విద్య ఉద్యోగాలలో వీరికి మొత్తంగా ఉద్యోగాలలో 10శాతం రిజర్వేషన్లు ఇస్తున్నా రని సమాజంలో 6 శాతం ఉన్న వారికి 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం బీసీలను నట్టేట ముంచే చర్య అన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల కారణంగా అర్హత ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు అవకాశాలు కోల్పోతున్నారని ఆగ్రహంవ్యక్తం చేశారు. సమాజంలో 60 శాతానికి పైగా ఉన్న బీసీలకు కేవలం 27 శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పించడం అగ్రవర్ణాల పరిపాలనకు నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి తక్షణమే పున పరిశిలించి తెలంగాణ రాష్ట్రంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల ప్రక్రియను అగ్రవర్ణాల జనాభా శాతంలో ఉన్న సరైన పేదలకె అమలు జరిగేలా ప్రణాలికను సిద్ధం చేసిన తర్వాతే రాష్ట్రంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలుచేయాలని డిమాండ్ చేశారు. మొన్న ఈడబ్ల్యూఎస్ కోటాలో ఉద్యోగాలు పొందిన అభ్యర్థుల ఆదాయ వివరాలపై విచారణ జరిపించి తగుచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల జనాభా దామాషా ప్రకారం విద్యా



ఉద్యోగ రాజకీయ రంగాలలో 60 శాతం రిజర్వేషన్లు ప్రకటించినప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యలిజాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షుడు బోల్ల నాగరాజు, ఉపాధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా పడిగెల రవీందర్



**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 06 :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా జగిత్యాల జిల్లా అర్వపల్లి గ్రామానికి చెందిన పడిగెల రవింధర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సీమ శ్రీనివాస్ రావు ఆదివారం తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో స్వరాష్ట్ర సాధన కోసం రవింధర్ రెడ్డి తెరాస నాయకునిగా అనేక నిర్మాణాత్మక, ఆందోళాత్మక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అప్పటి ప్రభు త్వం ఉద్యమించిన ఉద్యమకారులను, కళాకారులను గుర్తించడంలో విఫలమై య్యాయి. కనీసం వీళ్ళు ఉద్యమకారులు అని గుర్తించిన పాపాన పోలేదు.

కానీ ఉద్యమకారుల ఫోరం స్థాపించి మన సమస్యల పై మనమే పోరాడాలని నిర్ణయించి, నేడు రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ లలో ఉద్యమ కారులకు ఒక కాలం కేటాయించే విధంగా పోరాడి సాధించిన ఘనత ఫోరం కే దక్కుతుంది. అంతే కాదు తెలంగాణ ఉద్యమం లో పనిచేసిన నిజమైన ఏ ఒక ఉద్యమకారునికి అన్యాయం జరిగినా సహించం. ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు షరతులు లేకుండా కేసులు ఉన్నా ప్రతి ఉద్యమకారులకు 250 చ.గ నివాస స్థలం, గుర్తింపు కార్డు, హెల్త్ కార్డు, బస్ పాస్ సౌకర్యంతో పాటు నెలకు 25 వేలు గౌరవ భృతి ఇవ్వాలనే డిమాండ్లను నెరవేర్చుకునే వరకు ఉద్యమకారు లందరిని ఐక్యం చేసి ఫోరం అధ్యక్షులు సీమ శ్రీనివాస్ రావు నాయకత్వంలో పోరాడి మా న్యాయ బద్ధమైన హక్కులు సాధించే వరకు విశ్రమించే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా పడిగెల రవింధర్ రెడ్డి పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తన నియామకం పట్ల తోటి సీనియర్ ఉద్యమ నాయకులు చింతల గంగాధర్, తన్నీరు సత్యం రావు, నాచు పెల్లి రెడ్డి, సింగరావు, పదాల శ్రీనివాస్, నక్క గంగాధర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# రోజూ వ్యాయామం చేస్తే అది పెరుగుతుందట.. ఏదో తెలుసా..!

రక్తంలో కొలెస్టరాల్ లాంటి జీవనశైలి వ్యాధులతో సతమతమవుతున్నారు. ఈ దీర్ఘకాలిక వ్యాధులతో అప్పటికప్పుడు వచ్చే సమస్య ఏమీ లేకపోయినా దీర్ఘకాలికంగా చూసుకుంటే మాత్రం ఆయుఃప్రమాణం తగ్గుతుంది. సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నవారితో పోల్చితే ఈ వ్యాధులు ఉన్నవారి ఆయుష్షు తక్కువని చెప్పవచ్చు. అయితే వ్యాధులతో సంబంధం లేకుండా ఎవరైనా నిత్యం వ్యాయామం చేయడం ద్వారా ఆయుఃప్రమాణాన్ని పెంచుకోవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. జీవనశైలి వ్యాధులతో బాధపడేవారితోపాటు ఆరోగ్యంగా ఉన్న వారి ఆయుఃప్రమాణం పెరగడానికి వ్యాయామం బాగా పనిచేస్తుందని హెల్త్ ఎక్స్‌పర్ట్స్ సూచిస్తున్నారు. మనిషి జీవిత కాలం పెరగాలంటే ప్రతిరోజు సగటున 7 వేల అడుగులు నడవాల్సిందేనని సూచిస్తున్నారు. లేదంటే వారంలో కనీసం రెండున్నర గంటలు శారీరక శ్రమ చేయాల్సిందేనని అంటున్నారు. ఇటీవల జరిగిన అధ్యయనాల ఫలితాల ఆధారంగా నిపుణులు ఈ సూచనలు చేస్తున్నారు.పట్టణ ప్రాంతాల్లో నివసించే వారు టెన్నిస్, సైక్లింగ్, స్విమ్మింగ్, జాగింగ్ లేదా బ్యాడ్మింటన్ లాంటి క్రీడలపట్ల దృష్టిపెడితే శరీరాలకు మంచి వ్యాయామం అవుతుందని ఇటీవల రెండు వేర్వేరు అధ్యయనాల్లో తేలింది. ఈ రెండు అధ్యయనాలు కూడా శారీరక శ్రమతోనే మనిషి జీవితకాలం పెరుగుతుందని స్పష్టంచేశాయి. దశాబ్దకాలంగా దాదాపు 10 వేల మంది స్త్రీలు, పురుషుల అభిప్రాయాలను సేకరించి, వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, వచ్చిన ఫలితాల ఆధారంగా నివేదికను రూపొందించారు.శరీరాలకు కావాల్సినంత వ్యాయామం లేకపోవడంవల్ల గుండెపోటు, పక్షవాతం లాంటివి సంభవించి అకాల మరణాలు సంభవిస్తున్నాయి. ఈ క్రమంలో నిత్యం వ్యాయామం చేయడం ద్వారా ఈ అకాల మరణాలను 70 శాతం వరకు తగ్గించవచ్చని నూతన అధ్యయనాల్లో తేలింది. సాధారణ వ్యాయామంతోపాటు యోగాసనాలు వేసేవాళ్లు శారీరకంగా, మానసికంగా ఉల్లాసంగా ఉంటారని ఈ అధ్యయనాలు సూచించాయి. వ్యాయామాలవల్ల ఆయుర్దాయం పెరుగడమేగాక వ్యాధినిరోధక శక్తి కూడా పెరుగుతుందని అధ్యయనాల్లో తేలింది.నిత్యం వ్యాయామాలు చేసేవాళ్లతో పోల్చితే.. అస్సలు వ్యాయామం చేయనివాళ్లు, అరుదుగా వ్యాయామం చేసేవాళ్లలో వ్యాధినిరోధక శక్తి తగ్గినట్లు పరిశోధనలు స్పష్టంచేశాయి. 2018లో అమెరికాలో జరిగిన అధ్యయనం ప్రకారం.. అమెరికన్లలో 40



నుంచి 70 ఏండ్ల మధ్య వయసువారి మరణాలు ఎక్కువగా నమోదయ్యాయి. వారిలో 10 శాతం మంది మరణాలకు చాలా తక్కువ సమయం వ్యాయామం చేయడమే కారణమని తేలింది. కాబట్టి నిత్యం వ్యాయామం చేయడం అన్ని విధాలా మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

# గుండె జబ్బుల బారిన పడొద్దంటే మీ వంటలో ఈ మార్పు తప్పక చేయండి..!



ఈ మధ్య కాలంలో గుండె జబ్బుల మరణాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. వీటిలో చాలా మరణాలకు రక్తంలో కొవ్వు పేరుకుపోవడమే ప్రధాన కారణం అవుతోంది. మరి రక్తంలో కొవ్వు

పేరుకోకూడదు అంటే మన ఆహారపు అలవాట్లలో చాలా మార్పులు చేసుకోవాలి. ముఖ్యంగా మనం వాడే వంట నూనె విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. మన ఆరోగ్యం కచ్చితంగా మనం ఇంట్లో ఏ వంట నూనె ఉపయోగిస్తున్నాం అనే దానిపై ఆధారపడి ఉంటుంది.అదేవిధంగా నూనె రకం ఏదైనా సరే దాన్ని ఎక్కువగా వినియోగించడం కూడా మన గుండె ఆరోగ్యానికి కీడు చేస్తుంది. నూనె ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల సిరల్లో చెడు కొలెస్ట్రాల్ పరిమాణం పెరుగుతుంది. దీనివల్ల ముందుగా అధిక రక్తపోటు వచ్చి ఆ తర్వాత గుండెపోటు, గుండె వైఫల్యం, కరోనరీ ఆర్టరీ డిసీజ్, ట్రిపుల్ వెస్సెల్ డిసీజ్లకు దారి తీస్తుంది. కాబట్టి మనం వంట నూనె రకంపైన మాత్రమేగాకుండా వంటల్లో వినియోగించే నూనె మోతాదు విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలి. రక్త నాళాల్లో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి కొన్ని మేలైన వంట నూనెలను మాత్రమే వినియోగించాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. నూనె విషయంలో వంటలో మార్పు చేయకపోతే అనారోగ్యాన్ని కొని తెచ్చుకున్నట్లే అవుతుందని హెచ్చరిస్తున్నారు. కొన్ని నూనెలు చెడు కొలెస్ట్రాల్‌కు చెక్ పెడతాయని, వాటిని తీసుకోవడంవల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచిస్తున్నారు. వేరుశెనగ నూనెతో కొలెస్ట్రాల్ పెరుగుతుందని అంటారు. కానీ ఇది అపోహ అని నిపుణులు అంటున్నారు.వేరుశనగ నూనెను ఉపయోగించడం ఆరోగ్యానికి మంచిది. వేరుశనగ నూనెలో విటమిన్ ఇ, ఫైటోస్టెరాల్ అధిక మొత్తంలో ఉంటాయి. అయితే అధిక రక్తపోటు, మధుమేహం లాంటి దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉన్నవాళ్లు నెలల తరబడి ఒకే నూనెను కాకుండా.. రెండు నెలలకు ఒకసారి నూనె రకాన్ని మారిస్తే బాగుంటుంది. అదేవిధంగా అవిసె గింజలలో ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. కాబట్టి అవిసె నూనెను వంటల్లో వాడితే శరీరంలో కొలెస్ట్రాల్‌తోపాటు మంట తగ్గుతుంది. అయితే అవిసె నూనెను అధిక ఉష్ణోగ్రత వద్ద మరిగించినా, ఫ్రిజ్‌లో పెట్టి కూల్ చేసినా దాని సహజ లక్షణాన్ని కోల్పోతుంది. కాబట్టి అలాంటి పొరపాటు చేయకూడదు.ఆలివ్ నూనె కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. అయితే మన దేశంలో ఆలివ్ నూనె ఉత్పత్తి తక్కువగా ఉంటుంది. దానిని మధ్యప్రాచ్యం, మధ్యధరా దేశాల నుండి దిగుమతి చేసుకోవాల్సి ఉంటుంది. కాబట్టి భారత్‌లో ఆలివ్ నూనె ధర చాలా ఎక్కువగా ఉంటుంది. కానీ ఆర్థిక స్తోమతను బట్టి అరుదుగానైనా ఆలివ్ నూనెను వంటలో భాగం చేసుకోవడం ముఖ్యం. దీనిలో విటమిన్ ఎ, విటమిన్ డి, విటమిన్ ఇ, విటమిన్ కె ఉంటాయి. అంతేగాక ఇది యాంటీ ఇన్‌ఫ్లమేటరీ కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సాయపడుతుంది.